# సింగిల్ పేజీ కథలు

## ఉత్తరాల దొంగ

''నమస్తే సంజయ్ బాబూ! ఏమిటి విశేషాలు?'' అంటూ వచ్చాడు సుబ్బారావు. సరిగ్గా అదే సమయానికి లంచ్ బాక్స్ ఓపెన్ చేస్తున్నాడు సంజయ్.

''ఏమున్నాయ్ సుబ్బారావుగారూ! మీరే చెప్పాలి'' అన్నాడు సంజయ్ బదులుగా.

''ఏదో డల్‌గా ఉన్నట్టున్నారు మీరీ పూట! కుర్రాళ్లు సార్ మీరు ఉత్సాహంగా ఉండాలి. అయినా ఏం మీ గర్ల్ ఫ్రెండ్‌గానీ లెటర్ రాయలేదా ఏమిటి?'' అన్నాడు సుబ్బారావు తను కూడా లంచ్ బాక్స్ ఓపెన్ చేస్తూ.

''అబ్బే అలాంటిదేం లేద్సార్'' అన్నాడు సంజయ్ మధురంగా సిగ్గుపడుతూ.

ఒక లిమిటెడ్ ఫర్మ్‌లో ఎంప్లాయీస్ ఇద్దరూ. సుబ్బారావు బాగా సీనియర్ అయితే సంజయ్ వచ్చి నెలే అయింది. అయినా సుబ్బారావు ఆఫీసులో అందర్నీ కలుపుకుపోయే టైపు కావడంతో ఇట్టే కలిసిపోతాడు.

★ ★ ★

ఒక నెల గడిచింది. ఈలోగా సంజయ్‌కి చిన్న సమస్య వచ్చింది. అతనికి ఉత్తరాలు సరిగా రావట్లేదు. లేకపోతే బాగా లేట్‌గా వస్తున్నాయి. పైగా ఓపెన్ చేసి ఉంటున్నాయి. అది కూడా అతని ఫ్రెండ్ రవి తన ఊరు వెళ్ళినప్పుడు తెలిసింది. సంజయ్ అక్కకి పెళ్ళి కుదిరింది. ఆ విశేషాలు రాస్తూ అతనికి ఇంటినించి ఒక లెటర్ రాశారు. కానీ ఆ లెటర్ సంజయ్‌కి చేరలేదు. అదే విధంగా అతని గర్ల్‌ఫ్రెండ్ రమ్య అతనికి రెండు



లెటర్లు రాసింది. కానీ వాటికీ రిప్లై రాయలేదని నిష్ఠూరాలతో ముందురోజే ఫోన్ చేసింది. రవి కూడా అదే విషయం చెప్పాడు. అతనివి కూడా రెండు మూడు లెటర్స్ రాలేదు. ఒక ఉత్తరమైతే బాగా లేట్‌గా ఓపెన్ చేయబడి వచ్చింది. ఆవేళ లంచ్ అవర్లో సుబ్బారావు దగ్గర ఈ సమస్య ప్రస్తావించాడు సంజయ్.

''అలా మీకూ జరిగిందా జాగ్రత్తండీ బాబూ! ఇక్కడి పోస్ట్‌మేన్‌ని అసలు నమ్మకూడదండీ!'' అన్నాడు సుబ్బారావు.

★ ★ ★

''దొంగ దొరికాడు!'' అన్నాడు సంజయ్.

''ఎవరు?'' అడిగాడు రవి.

ఇద్దరూ లంచ్ అవర్లో భోజనం చేస్తూ మాట్లాడుకుంటున్నారు.

''ఇవాళ, నిన్న ఎవరు సెలవు పెట్టారు?'' అన్నాడు సంజయ్.

''ఇంకెవరు? సుబ్బారావే? వాడే దొంగ'' అన్నాడు సంజయ్.

''ఎలా చెప్తున్నావ్?''

''నాలుగు రోజుల క్రితం నా పేరుమీద ఒక కవరు వచ్చింది. అందులో నా టిక్కెట్‌కి తగిలిన లాటరీని ఫలానా ఎడ్రస్ దగ్గర తీసుకోమని మన ఫ్రెండ్ రాజు రాసినట్టుగా ఉంది. ఒక లాటరీ టిక్కెట్ కూడా ఉంది. రెండ్రోజుల నించీ సెలవుపెట్టి ఆ టిక్కెట్ పుచ్చుకుని ఆ ఎడ్రస్ చుట్టూ తిరుగుతున్నాడు'' అన్నాడు సంజయ్.

''ఇంతకీ ఆ ఎడ్రస్ ఎవరిది?'' అడిగాడు రవి.

''మన ఇంటి ఓనర్‌కి గ్యాస్ స్టౌ రిపేర్ సెంటర్ లేదూ! అక్కడిది''

''అంటే రాసింది నువ్వేనన్నమాట''

''అవును''

''నీకు లాటరీ టిక్కెట్ ఎక్కడిది?''

''బస్టాప్‌లో దొరికింది''

''ఈ విషయం మన పర్సనల్ డిపార్ట్‌మెంట్‌కి తెలిస్తే బాగుండును''

''తెలుసు నాయనా రవీ, ఈ ఐడియా ఇచ్చింది మేమే. ఇదిగో సుబ్బారావు ఊస్టింగ్ ఆర్డర్స్'' అంటూ వచ్చాడు పర్సనల్ మేనేజర్ రామబ్రహ్మం.

**-ఎన్.రమ (ఆచంట)**

## బాబోయ్ పోలీస్

ట్రైన్ వేగంగా దూసుకుపోతోంది. రాహుల్‌కి హఠాత్తుగా మెలకువ వచ్చింది. విండో ఓపెన్ చేశాడు. చలిగాలి రివ్వున దూసుకొచ్చింది. ఆ గాలికి ఐదారు తుమ్ములొచ్చాయి. కర్చీఫ్ ముక్కుకి అడ్డం పెట్టుకుని విండోలోంచి బయటకి చూశాడు. తెలతెలవారుతోంది. ఆ మసక వెలుతురులోనే పరిసరాలన్నీ కొత్తగా అనిపించాయి. ఓ మైగాడ్! స్టేషన్ దాటిపోయాం నాకు తెలియకుండానే అనుకున్నాడు. నిద్రమత్తు వల్లే తను దిగాల్సిన స్టేషన్ ఎప్పుడో దాటిపోయిందని తనని తనే తిట్టుకున్నాడు.

''ఒరేయ్! రోహన్...లేవరా! మన స్టేషన్ దాటిపోయాం'' స్నేహితుణ్ణి కంగారుగా పిలిచాడు.

''ఉలిక్కిపడిన రోహన్ అప్పుడే మన స్టేషన్ వచ్చేసిందా'' మూతలు పడుతున్న కళ్లని బలవంతాన తిప్పుతూ అడిగాడు.

''హాం. మనం రావలసిన స్టేషనే కాదు మహాశయా! రెండు మూడు స్టేషన్లు కూడా దాటిపోయాం'' లగేజీ సర్దుతూ అన్నాడు.

''హాఁ'' అంటూ చటుక్కున తన లగేజీ కూడా సర్దుకున్నాడు. మరో ఐదునిముషాలకే ఏదో స్టేషన్లో ఆగింది. బ్యాగులు భుజాలకి తగిలించుకుని ఇద్దరూ దిగిపోయారు. రైలు మెల్లగా ముందుకి కదిలింది.

ప్రయాణికులంతా ఉరుకులు పరుగులతో హడావిడిగా స్టేషన్ బయటికి వెళ్లిపోతున్నారు. స్నేహితులిద్దరికీ బయటికి వెళ్లాలంటే భయంగా ఉంది. తమ ఖర్మకాలి పట్టుబడితే? టిక్కెట్ కలెక్టర్ పెనాల్టీ కట్టమంటే? వందల్లో ఉంటుంది. అయ్యబాబోయ్...జేబులో పదీ పదిహేనుకీ మించి లేదు.

''ఏం చేద్దాం రా!'' అంటూ కాసేపు తర్జన భర్జనలు

పడ్డారు.

**కావేవ ఏ కార్నర్‌లోనే కూ** ర్చుంటే...స్టేషన్లో జనం కాస్త **నద్దుమణుగుతారు.** ఎంట్రన్స్‌లో టిక్కెట్ కలెక్టర్ వుండడు. **ఆ టైంలో మెల్లగా జారుకుంటే** పోతుంది.

**అనుకున్నదే** తడవుగా ఓ కార్నర్ బల్లమీద సెటిల **య్యారు.** **భయంతో** గుండెలు చుపీచు మంటున్నాయి. **అటూ ఇటూ తిరుగుతున్న** కొంద్దంది **తమనే చూస్తున్న ఫీలింగ్‌తో** ఇద్దరూ **కుంచించుకుపోతున్నారు.** ధైర్యంగా **ఉందామనుకున్నా** వుండలేక పోతు **న్నారు.**

ఇక్కడెవరూ తెలిసినవారు కూడా వుండరు అనుకోగానే గుండెలు డప్పుల్లా మ్రోగడం మొదలెట్టాయి.

"ఏయ్...ఎవరు మీరు? ఓ గంట వరకూ ట్రైన్సేమీ లేవు? ఎందుకు కూర్చు న్నారు ఇక్కడ?" కరకుగా గద్దిస్తున్న కంఠంతో పాటు ఎదురుగా భయంకర మైన ఆకారం ప్రత్యక్షమైంది.

రాహుల్, రోహన్ ఉలిక్కి పడి తలెత్తి చూశారు.

సుమారు ఆరడుగుల పొడవు, నల్లని ఆకారం, ఆ రంగుతో కలిసిపోయిన పెద్ద గుబురు మీసాలు, ఎర్రటి కళ్ళు. కళ్ళకి, మీసాలకి నడుమ బొదురు కప్ప వంటి చప్పిడిముక్కు. నెత్తిమీద కాప్. ఖాకీ యూని ఫారం. పొట్టముందుకి పొడుచుకొచ్చి వుండడం వల్ల ఫ్యాంటు నడుం మీద నిలవలేక జారిపోతున్నట్లు నడుంకి చాలా దిగువ భాగంలో పటకాలాంటి బెల్ట్‌తో బిగించి ఉంది.

ఆ ఆకారాన్ని పసిపిల్లలు చ...స్తే "అమ్మో! బూచాడు" అని గట్టిగా అరిచి భయంతో అ...ల్ని కౌగిలించుకుంటారు.

ఆ రైల్వే పోలీసుని చూ...గానే "అమ్మో పోలీస్" అంటూ భయంతో బిక్కచచ్చిపో...యారు రాహుల్, రోహన్.

"ఏయ్ ఎవరు మీరు? ఈ ...యాల ఏం చేస్తున్నారు?" అథారిటీగా ప్రశ్నించడమే కాక-

"అవునూ ఈ బ్యాగుల్లో ఏం ...ఉంది?" చూపులకి అను మానాన్ని జతచేస్తూ అడిగాడు.

"...."

"బాంబులూ గట్రాలేవు క...!" అనుమానం కాదు నిజమే అన్నంత నమ్మకంగా ప్రశ్ని...చాడు. మళ్ళీ తనే


"నక్సలైట్లా...పీపుల్స్‌వార్ ...గ్రూపునకు చెందినవాళ్లా లేక..." వాళ్ల చుట్టూ తిరుగుతు నఖశిఖ పర్యంతం అను మానంగా చూస్తూ ప్రశ్నించాడు.

పోలీసు అనుమానపు ప్ర...శ్నలకి రాహుల్...రోహన్ కొయ్యబారిపోయారు. ఏం చె...ప్పాలనుకున్నా భయంతో నోరుపెగలక కళ్ళప్పగించి చూస్తు ఉండిపోయారు.

పెనం మీదనుంచి పొయ్యి...లో పడ్డట్టయ్యింది వారి పరి స్థితి. భయంతో గుండెలు గుబగు...బలాడుతూంటే, మాటలు రానివాళ్లల్లా అలానే చూస్తూండి...పోయారిద్దరూ.

"ఏంటి...అలా అమాయకం... మొహాలు పెడితే వదిలే స్తాననుకుంటున్నారా? అలాంటి ట్రిక్స్ మనదగ్గర పనిచే యవు. ఏ మాటా వాళ్ళే చెప్పి మర్యాదగా లొంగిపోండి. శిక్ష అయినా తగ్గుతుంది." గట్టిగా హూంకరించాడు.

అన్యదాశరణం నాస్తి! అనుకుని "సార్ మీరేదో అంటు న్నారు. మేం అలాంటివాళ్లం కాదు సార్" అన్నారు. పోలీసు ధోరణి శృతిమించుతోందని భయం భయంగా అప్పటికి



నోరువిప్పారు.

"మేము...మేము ఇంజనీరింగ్ స్టూడెంట్స్‌మి సార్" ఎట్టకేలకు చెప్పారు.

"సో వాట్...మీలో ఇంజనీర్లుంటారు...డాక్టర్లుం టారు..లాయర్లుంటారు...అది మామూలే" మీ వేషాలు నా దగ్గర కాదు సుమీ అన్నట్టు దబాయించాడు.

"కాదు సార్. మేం థర్డియర్ ఇంజనీరింగ్ స్టూడెం ట్స్‌మి. కావాలంటే టిక్కెట్స్ చూడండి. మొద్దునిద్ర పట్టే యడం వల్ల మేం దిగాల్సిన వూరు దాటిపోయాం...అందుకే ఇక్కడ దిగాం"

ఇద్దరూ టిక్కెట్లు చూపించారు.

టిక్కెట్‌ని కాసేపు పరీక్షగా చూసి..."టిక్కెట్స్ చూపిస్తే మీరు స్టూడెంట్స్ అని అర్థమా?" అదే అనుమానపు చూపు.

స్టూడెంట్స్‌మని ఎలా నిరూపించాలో కాసేపు అర్థంకా లేదు. రాహుల్‌కి హఠాత్తుగా గుర్తొచ్చి బ్యాగ్ ఓపెన్ చేశాడు.

బ్యాగులోంచి బయటపడిన వాటిని కళ్ళు విప్పార్చి మరీ చూడసాగాడు. పుస్తకాలు...బట్టలు. పుస్తకాలు చేతిలోకి తీసు కుని చూశాడు. అవి ఇంజనీరింగ్ బుక్స్.

బ్యాగులోంచి తీసిన ఐడెంటిటీ కార్డు పోలీసుకిచ్చాడు రాహుల్.వెంటనే రోహన్ కూడా బ్యాగులోంచి బుక్స్, బట్టలు బయటపడేసి తన కార్డ్ కూడా చూపించాడు.

ఐడెంటిటీ కార్డులని అటు తిప్పి ఇటు తిప్పి పరిశీలించి చూశాడు. పాపం కుర్రాళ్ళు నిజమే చెప్పారు. అందర్నీ అను మానించడమే మా పోలీసువృత్తి అనుకుని వెంటనే తగ్గిపో వడం ఇష్టంలేక-

"మూడు స్టేషన్లు దాటొచ్చి ఇక్కడ దిగారేంటి? వంద రూపాయిలు కట్టండి. లేదా స్టేషన్ మాస్టారి దగ్గరికి నడ వండి మీ సంగతి ఆయనే చూసుకుంటాడు" అన్నాడు ... కడుపు పోలీస్ గద్దిస్తూ.

"హమ్మయ్య" అంటూ తేలిగ్గా నిట్టూర్చారిద్దరూ. ... తప్పించుకోవడానికే కదరా మావా! కార్నర్లో కూచుంది ... పడ్డ మనసులో అనుకుని

"నిద్రపట్టడం వల్ల మెలకువ రాలేదు. అందుకే ఇక్క... దిగాల్సి వచ్చింది. మాకు తెలిసినవాళ్ళు ఇక్కడెవరూ లేరు. మా ఊరు వెళ్లడా నికి డబ్బుల్లేకేసార్ ఇలా కూచుండి... ఎటూ బ్యాంకులో డబ్బులున్నాయని... టిక్కెట్ పోనూ మిగిలిన డబ్బంతా ఖర్చుచేశాం" రాహుల్ చెప్పగానే రోహన్ "అవును సార్" అన్నాడు నిజా యితీగా.

నూనుగు మీసాల్తో అమాయ... కంగా చూస్తున్న రాహుల్, రోహన్ లను చూడగానే "పాపం అన్పిం... చింది" బుర్రమీసాల పోలీసుకి.

"అయితే మీ దగ్గర రిటన్ టిక్కె ట్స్‌కి మనీ లేదంటారు" నిర్ధారణ కోసం అన్నట్టు అడిగాడు.

"అవున్సార్ అందుకే కదా ఏం... చేయాలో తోచక ఇలా కూర్చున్నాం" ఇద్దరూ టక్కున చెప్పారు.

ఇంతలో ఇటు వస్తున్న ట్రైన్ అనౌన్స్ చేశారు. పోలీస్ టకటక బూట్లు చప్పుడు చేసుకుంటూ వెళ్లిపోయాడు.

రాహుల్, రోహన్లిద్దరూ పెద్దగండం నుంచి బయటపడి నట్టు తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నారు. సమస్య మళ్లీ మొదటి కొచ్చింది. జేబులో మనీలేదు. వూరు చేరేదెలా? అను కుంటూ ఉండగానే.

ఆ పోలీసు తమ వైపు వస్తూ కన్పించాడు.

ఇద్దరిలోనూ సన్నగా వణుకు మొదలైంది.

"ఇంతకీ ఏం చేద్దామనుకుంటున్నారు. మీ ఊరు ఎలా వెళతారు?" వచ్చి ఎదురుగా నిలబడి అడిగాడు పోలీస్.

"అదే అర్థం కావడం లేదు సార్" అన్నారు జాలిగా చూస్తూ.రెండు టిక్కెట్లు వారి చేతిలో ఉంచాడు. అయోమ యంగా చూశారిద్దరూ.

"చూడండి అంత మొద్దునిద్ర పనికిరాదు. నాన్న పంపే డబ్బేకదాని ఇష్టం వచ్చినట్టు ఖర్చుపెట్టి కష్టాలు కొనితెచ్చుకో కండి. అసలే రోజులు బావుండలేదు. ఒక్కరోజు స్టేషన్లో గడి పారంటే మీ ఫ్యూచరంతా నాశనమైపోతుంది. బుద్ధిగా చదు వుకుని అమ్మానాన్నలకి మంచిపేరు తీసుకురండి"

ఇంతలో ట్రైన్ స్టేషన్లోకొచ్చింది. ఆ రైల్వే పోలీసు చేసిన సాయానికి పదే పదే కృతజ్ఞతలు చెప్పుకుని రైలెక్కారు. బాబోయ్ పోలీసు అనుకోబోయి భలే పోలీస్...మంచి పోలీస్ అనుకున్నారు. పోలీసుల మీదున్న దురభిప్రాయం తుడిచి పెట్టుకుపోగా కనుమరుగవుతున్న పోలీసుని కృతజ్ఞతగా చూశారిద్దరూ.

**-కర్లపూడి విజయలక్ష్మి (బాపట్ల)**